# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

శనివారం | 18 జనవరి 2025 | పేజీలు 8


## సంక్రాంతి వేళ ఆర్టీసీకి కాసుల పంట..
## వారం రోజుల్లో 16 కోట్ల 47 లక్షలు




హైదరాబాద్ పెన్ పవర్:వరంగల్ ఆర్టీసీకి సంక్రాంతి పండుగ భారీగా ఆదాయం తెచ్చిపెట్టింది. జనవరి 9 నుంచి 15 వరకు.. వారం రోజుల్లో 16 కోట్ల 47 లక్షల ఆదాయం వచ్చింది. సాధారణ రోజుల్లో 2 కోట్ల ఆదాయం వస్తుండగా.. పండుగకు 14 కోట్లకు పైగా ఎక్కువ ఆదాయం వచ్చింది. 26 లక్షల 61 కిలోమీటర్ల

-6 లో




స్పెషల్ ఆఫీసర్ కె.శశాంక్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- షామీర్‌పేట్‌లో సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలిసి స్పెషల్ ఆఫీసర్ శంశాంక సమీక్ష..
- గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ భూములను గుర్తించాలి..
- వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా చెల్లిస్తుంది..
- రాళ్ళు, రప్పలు, గుట్టలతో సాగుకు అనువుగా లేని భూములకు రైతు భరోసా తొలగించాలి..
- వ్యవసాయేతర.. వ్యవసాయ యోగ్యమైన భూములుగా విభజించి రైతు భరోసా..

# అర్హులైన నిరుపేదలకు...
# సంక్షేమ పథకాలు

### మేడ్చల్ జిల్లాలో స్పెషల్ ఆఫీసర్ స్టేట్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ కమిషనర్ కె.శశాంక పర్యటన..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 17:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పని చేయాలని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్పెషల్ ఆఫీసర్ స్టేట్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ కమిషనర్ కె.శశాంక అన్నారు.. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షామీర్‌పేట్ తహశీల్దార్ కార్యాలయంలో సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ గౌతంతో కలిసి స్పెషల్ ఆఫీసర్ శంశాంక సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారిగా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి సర్వే నెంబర్ ప్రకారం వ్యవసాయానికి యోగ్యమైనదా, కాదా అనే స్పష్టతను గుర్తించి నివేదికలను తయారు చేయాలని సూచించారు.. ఫైనల్‌గా తహశీల్దార్ సమగ్ర నివేదికను పరిశీలించాలని తెలిపారు.. గుట్టలు,రాళ్ళు, లేలవుట్లు, కాలేజీలు, గోడౌన్‌లను, పౌల్ట్రీ, ఇటిక బట్టిలు వంటి వాటిన వ్యవసాయేతరంగా చూపించాలన్నారు.

-2లో

## బీఆర్ఎస్ కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసింది



- ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలవుతుందన్న జీవన్ రెడ్డి
- షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కూడా బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతోందని విమర్శ
- రైతులకు బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వ్యాఖ్య

-6 లో

## కల్వకుంట్ల కుటుంబంలో అందరిపై కేసులు ఉన్నాయి

- కాంగ్రెస్ అధికారంలో ఉండటాన్ని కల్వకుంట్ల కుటుంబం ఓర్వలేకపోతోందని విమర్శ
- కేటీఆర్ మీద పెట్టింది లొట్టపీసు కేసైతే ఏసీబీ, ఈడీ ఎందుకు వచ్చాయని ప్రశ్న
- ఢిల్లీలో తెలంగాణ పరువు తీశారని విమర్శ

-6 లో



# అర్హులైన నిరుపేదలకు.. సంక్షేమ పథకాలు..

## దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి రేషన్ కార్డులు..

కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్‌లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే ఆమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు..అలాగే రాష్ట్రంలో ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట మాత్రమే ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు ఉండాలని, అర్బన్‌లో రూ.2 లక్షలుగా ఉండాలన్నారు..



షామీర్‌పేట్ తహశీల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సమీక్షా సమావేశం..



రేషన్ కార్డుల సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి కె.శశాంక్

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వీరికి మాత్రమే..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6 చొప్పున రెండు విడతలుగా రూ. 12 వేల నగదు సాయం అందించనున్న నేపథ్యంలో..! 2023–24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.. అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు.. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో తలెత్తితే, వాటిని స్వీకరించి, పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..

## ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులు..

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరి గుడిసెల్లో నివసించే వారు, అద్దె ఇళ్లలో నివాసం, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులుగా తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తారని స్పష్టం చేశారు.. ఇందుకోసం ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్‌లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ,జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు.. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్‌కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు..

ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ జిల్లాలో 12,243 రేషన్ కార్డుల దరఖాస్తులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పెషల్ అధికారి కె.శశాంకకి వివరించారు.. అనంతరం షామీర్‌పేట మండలంలోని అలియాబాదులో స్పెషల్ ఆఫీసర్ శశాంక ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు దారు పద్మ ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి తూంకుంటకు వెళ్లి అక్కడ నిర్వహిస్తున్నరేషన్ కార్డుల సర్వేను పరిశీలించి సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు, సలహాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి,షామీర్‌పేట్ తహశీల్దార్ యాదగిరి, డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా పౌరసరఫరా అధికారి సుగుణబాయి, హౌజింగ్ పిడి రమణ మూర్తి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, ఎంపిడిఓ మమత బాయి, తదితరులు పాల్గొన్నారు..

## వ్యవసాయేతర భూముల జాబితాను జాగ్రత్తగా రూపొందించాలి..

వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూముల జాబితాను వేరువేరుగా రూపొందించాలని..!

ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని స్టేట్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ కమిషనర్ కె.శశాంక్ ఐఏఎస్ అన్నారు.. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్షుణ్ణంగా క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలని సూచనలు చేశారు.. ఈ వ్యవసాయేతర భూముల జాబితాను పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించి, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు..

- మొదటి పేజి తరువాయి

గ్రామస్థాయిలో గ్రామ సభలు, మున్సిపాలిటీ స్థాయిలో వార్డు సభలను పక్కాగా నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించు కోవాలని సూచించారు..

## వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకే.. పంట పెట్టుబడి సాయం..

గ్రామ సభలు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, సభలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని స్పెషల్ ఆఫీసర్ కె.శశాంక ఆదేశించారు.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను..! వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే, పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున రెండు విడతలుగా రూ.12 వేలు రైతు భరోసా ప్రభుత్వం అందజేస్తుంది.. భూ భారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని స్పెషల్ ఆఫీసర్ స్పష్టతను ఇచ్చారు.. అదేవిధంగా ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని సూచించారు..





# ముఖ్యమైన గిరిజన, ఆదివాసీ ఉద్యమాలు.. సర్దార్ల తిరుగుబాటు ఎందుకు జరిగిందంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశంలో గిరిజన ఉద్యమాలు పలు కారణాలతో ఉద్భవించాయి. బ్రిటీష్ పరిపాలనా కాలంలో బ్రిటిష్ నియంతృత్వ వైఖరికి, దోపిడీకి, అణచివేతకు, గిరిజన వ్యతిరేక విధానాలను నిరసనగా గిరిజనోద్యమాలు ఉద్భవించి కొనసాగాయి. గిరిజన సమూహాలు తమ సంస్కృతిని కాపాడుకునేందుకు, తమ గిరిజన సామాజిక, రాజకీయ వ్యవస్థాపనను పున: స్థాపించుకోవడానికి వివిధ ప్రాంతాల్లో అనేక గిరిజనోద్యమాలు తలెత్తాయి. స్వాతంత్ర్యానంతర కాలంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ ఆర్థిక విధానాల వల్ల తమ ఉనికిని, గుర్తింపును కోల్పోతామేమోననే భయాందోళనలు గిరిజన సమూహాల్లో ఏర్పడ్డాయి. ఆ భయాందోళనల పర్యవసానంగా ఎన్నో ఉద్యమాలు తలెత్తాయి. కొన్ని తెగల్లో సామాజిక, మతపరమైన కారణాల వల్ల కూడా ఉద్యమాలు బయల్దేరాయి. కొన్ని ముఖ్యమైన గిరిజన, ఆదివాసీ ఉద్యమాల గురించి తెలుసుకుందాం.



### సర్దార్ల తిరుగుబాటు

రెండో షా ఆలమ్ బెంగాల్, బిహార్, ఒరిస్సా దివానీలకు 1765లో తూర్పు ఇండియా కంపెనీకి గ్రాంటుగా ఇచ్చాడు. ఇది ఆ ప్రాంతాల్లోని రాజులు, కుల పెద్దల అధికారానికి గొడ్డలిపెట్టు కావడంతో బిహార్ దివానీలో భాగమైన చోటానాగ్‌పూర్ ప్రాంతంలో వారంతా తమ అనుచరులతో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఆదివాసి రాజులు, కుల పెద్దలను సర్దార్లని పిలిచేవారు. వీరి నాయకత్వంలో తిరుగుబాటు జరిగింది. కాబట్టి దీనికి సర్దార్‌తిరుగుబాటు అని పేరు వచ్చింది.

### రంప తిరుగుబాటు

ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీల సమస్య వందల సంవత్సరాలుగా కొనసాగుతున్నది. ఆదివాసీలు బ్రిటీష్ పాలకులకు, వారి అండతో దోపిడీ సాగించిన భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు, ముస్తాదారులకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించారు. మొదటిసారి 1802%-%1803వ సంవత్సరంలో ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా చోడవరం తాలుకాలో ఉన్న రంప ప్రాంతంలో రామభూపతి నాయకత్వంలో కోయ తిరుగుబాటు జరిగింది.

### తెభాగా గిరిజన రైతాంగ పోరాటం

తెభాగా పోరాటం భూస్వాములకు రైతులు చెల్లించే పంట వాటాను సగం నుంచి మూడో వంతుకు తగ్గించాలన్న డిమాండ్‌తో1946, సెప్టెంబర్‌లో ప్రారంభమైంది. ఉత్తర బెంగాల్లోని దీనాపూర్ %-% రంగాపూర్‌లోప్రారంభమై ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వ్యాపించి 24 పరగణాల వరకు విస్తరించింది. ఈ పోరాటంలో ప్రధానంగా ఆదివాసీలు, సంతాల్ రైతులు పాల్గొన్నారు. ఈ పోరాటానికి కిసాన్ సభ నాయకత్వం వహించింది.

### భిల్లు ఆదివాసీ తిరుగుబాటు

భిల్లు జాతికి చెందిన ఆదివాసీలు గుజరాత్‌లోని సూరత్, పడమటి ఖాందేశ్‌లో తపతి నదీలోయ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నారు. 1800 నుంచి మరాఠా పాలనలో భిల్లులు హింసాకాండకు గురయ్యారు. 1809లో భిల్లులు సమూహాలుగా ఏర్పడి మరాఠా పాలకులకు వ్యతిరేకంగా ఆ తర్వాత బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు చేశారు.

### సంతాల్ తిరుగుబాటు

సంతాల్ తిరుగుబాటు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా 1885లో జరిగింది. సంతాల్‌లు నివసించే ప్రాంతాన్ని సంతాల్ పరిగణాలుగా పేర్కొనేవారు. ఈ ప్రాంతం బెంగాల్, బిహార్, ఒరిస్సా రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. 1793లో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన శాశ్వత జమిందారీ పద్ధతి, సంతాల్‌లు తరతరాలుగా అడవిని చదును చేసి సాగు చేసుకుంటున్న భూములను జమీందార్ల పరం చేసింది. సంతాల్ గ్రామాల్లోకి బెంగాలీ వర్తకులు ప్రవేశించి అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి, బాకీ కింద సంతాల్‌ల భూములను స్వాధీనం చేసుకున్నారు. వీటికి వ్యతిరేకంగా 1811, 1820, 1892 సంవత్సరాల్లో అనేక చోట్ల సంతాల్‌లు తిరుగుబాట్లు చేశారు.

### ఆదిలాబాద్ గోండుల తిరుగుబాటు

19వ శతాబ్దం చివరి వరకు గోండులు అడవిలో పోడు వ్యవసాయం చేసి, స్వేచ్ఛగా జీవించేవారు. 20వ శతాబ్దం ప్రారంభం నుంచి బ్రిటీష్ ప్రభుత్వం ప్రత్యక్షంగా తన అధీనంలో ఉన్న ప్రాంతాల్లోను, సామంతరాజుల ఏలుబడిలో ఉన్న ప్రాంతాల్లోను అటవీ చట్టాలను ప్రవేశపెట్టింది. తద్వారా గోండు రైతులపైన వివిధ రకాలైన పన్నులను విధించారు. పంట కల్లాల్లో ఉండగానే అంతకుముందు అప్పులిచ్చిన వ్యాపారులు బాకీ కింద బస్తాలకు బస్తాలు ధాన్యాన్ని తీసుకుపోయే వారు. ఇలాంటి పరిస్థితుల్లో కుమ్రం భీం 1940లో గూడేలన్నీ తిరిగి గోండులను సమావేశపరిచి పోరాట మార్గాన్ని వివరించి చెప్పారు. ఈ విధంగా జోడేఘాట్ ప్రాంతంలో గోండులు కుమ్రం భీం నాయకత్వంలో తిరుగుబాటు చేశారు.

### మన్యం తిరుగుబాటు

విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఆంగ్లేయుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా 1922%-%24ల మధ్యకాలంలో అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో మన్యం గిరిజనులు సాయుధం పోరాటం చేశారు. తూర్పు గోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో బ్రిటీష్ పాలకుల అండతో జమీందార్లు, ముస్తార్లు, పోలీసులు కోయ, కొండరెడ్లపై విపరీతంగా పన్నులు విధించుతూ బ్రిటీష్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పని కోసం గిరిజనులతో బలవంతంగా పనులు చేయించాలని ప్రయత్నించడంతో వీరందరి పట్ల పేరుకుపోయిన అసంతృప్తి తిరుగుబాటుకు దారి తీసింది.

### కోల్ తిరుగుబాటు

ఈ తిరుగుబాటు బుద్ధో భగత్ నాయకత్వంలో జార ండ్‌లో జరిగింది. ఇందుకు కారణం ప్రభుత్వ చట్టాలు గిరిజనేతరులను అనుమతించడం. 1832లో ప్రారంభమైన తిరుగుబాటు కలకత్తా, దీనాపూర్, బెనారస్ ప్రాంతాలకు విస్తరించింది.

### వర్లీ తిరుగుబాటు

మహారాష్ట్ర కోస్తా జిల్లా అయిన థానేలో ఎక్కువ సంఖ్యలో వర్లీలు నివసిస్తున్నారు. వర్లీల ప్రధాన వృత్తి వ్యవసాయం. మిగతా అన్ని ప్రాంతాల్లో మాదిరిగానే భూస్వాములు వారి భూములను లాక్కొని వారిని వ్యవసాయ కూలీలుగా దిగజార్చారు. 1944లో రెండో ప్రపంచ యుద్ధం ప్రభావం వల్ల నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. కానీ వర్లీలకు చెల్లించే వేతనాల్లో పెరుగుదల లేకపోవడంతో వర్లీల జీవన పరిస్థితులు పూర్తిగా దిగజారాయి. దోపిడీ నుంచి విముక్తి పొందడానికి కిసాన్ సభ నాయకత్వంలో వర్లీలు పోరాటం చేశారు.

# ‘ఒకేఒక్కడు’లో అర్జున్‌లా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంచలన నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:**నల్గొండ జిల్లా: ‘ఒకేఒక్కడు’ సినిమాలో ఒక్కరోజు ముఖ్యమంత్రి అయిన తర్వాత అర్జున్ కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకుంటాడు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అధికారులను, ఉద్యోగులను ఏమాత్రం ఉపేక్షించకుండా ఊస్టింగ్ ఆర్డర్ ఇస్తుంటాడు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా ఇంచుమించు ఇలాంటి నిర్ణయమే తీసుకుని వార్తల్లో నిలిచారు. విధుల్లో అలసత్వం వహించిన పంచాయతీ కార్యదర్శులపై కలెక్టర్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా కలెక్టర్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. 100 మంది పంచాయతీ కార్యదర్శులు ఆరు నెలల పాటు చెప్పాపెట్టకుండా విధులకు గైర్హాజరు అవడంపై వివరణ ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ నోటీసులు ఇచ్చారు. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు అనారోగ్యం పేరుతో విధులకు గైర్హాజరు అయి కూడా జీతాలు తీసుకున్నట్లు కలెక్టర్ విచారణలో







బట్టబయలైంది. ఈ పంచాయతీ కార్యదర్శుల్లో కొందరు వాళ్ల పోస్టింగ్ కోసం జిల్లా పాలనాధికారి మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేసినట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. టీఎన్జీవో సంఘం డీపీఓ ఆఫీస్ ను గుప్పిట్లో పెట్టుకుని పైరవీలు చేస్తున్నట్లు
ఆరోపణలొచ్చాయి.
పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగం చేయడం మానేసి.. రాజకీయాలు ఎక్కువ చేస్తున్నారని కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంటి పన్నులు వసూలు చేసి చలాన్ కట్టకుండా కార్యదర్శులు సొంతానికి వాడుకున్నారని జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదులు అందాయి. డబుల్ రసీదు పుస్తకాలు మెయింటెనెన్స్ గురించి అడిగే వారు ఎవరూ లేకపోవడంతో ఆన్‌లైన్లో తక్కువ చూపించి ఆఫ్‌లైన్‌లో ఎక్కువ వసూలు చేసి అధికారులను తప్పుదోవ పట్టించారనే ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది.
కలెక్టర్ అనుమతి లేకుండా పంచాయతీ కార్యదర్శులు ఒక్కొక్క గ్రామ పంచాయతీలో 10 లక్షల నుంచి 15 లక్షల వరకు ఎంబీ (మెజర్ మెంట్ బుక్)
రికార్డ్ చేశారని
ఆరోపణలున్నాయని, ఇలా
చేయడం చట్ట విరుద్ధమని కలెక్టర్ మండిపడ్డారు.
విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న నల్గొండ జిల్లాలోని కొందరు అధికారుల భరతం పట్టి, అధికార యంత్రాంగాన్ని గాడిన పెట్టేందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేస్తున్న ప్రయత్నంపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## నిజమే చెప్తున్నా.. నాకు రుణమాఫీ అయ్యింది.. కేటీఆర్‌కు షాకిచ్చిన వృద్ధురాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**చేవెళ్లలో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు సభలో కేటీఆర్ కు అనుకోని షాక్ తగిలింది. నీకు రుణమాఫీ అయ్యిందా అని ఓ వృద్ధురాలిని కేటీఆర్ ప్రశ్నించగా.. నాకు రుణమాఫీ అయ్యిందని కుండబద్ధలు కొట్టింది. అబద్ధమెందుకు.. 25వేల రుణమాఫీ అయ్యింది..మళ్లీ బ్యాంక్ కెళ్లి క్రాఫ్ లోన్ తెచ్చుకున్నానని చెప్పింది. గతంలో మా ఊరికి బస్సు రాకపోయేదని.. ఇప్పుడు వస్తుందని కేటీఆర్ కు మొహం మీదే చెప్పేసింది. రైతు సభలో మాట్లాడిన కేటీఆర్.. కాంగ్రెస్ మేనిఫేస్టో ప్రకారం రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరుగ్యారంటీల్లో అర గ్యారంటీనే అమలయ్యిందన్నారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు .రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలనరి కేటీఆర్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ నేతలను నిలదీయాలన్నారు. ఎకరాకు రైతుకు రూ. 17500 రేవంత్ సర్కార్ బాకీ పడిందన్నారు. రాష్ట్రంలో ప్రతీ మహిళకు రూ. 30 వేలు ప్రభుత్వం బాకీ పడిందని చెప్పారు.

## : టీడీపీ ఎమ్మెల్సీ అనుచరుడిని చితకబాదిన బీటెక్ రవి అనుచరులు

- రాంగోపాల్ రెడ్డి అనుచరుడిపై దాడి
- ఎగ్జామ్ రాసేందుకు వెళ్తున్న ప్రకాశ్ ను చితకబాదిన వైనం
- సాయంత్రం కలెక్టరేట్ ముందు రచ్చ చేసిన బీటెక్ రవి అనుచరులు



**హైదరాబాద్ పెన్ పవర్:**కడప జిల్లా పులివెందుల టీడీపీలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అనుచరుడు, వేంపల్లికి చెందిన ప్రకాశ్ రేషన్ షాప్ కోసం పులివెందులలోని పాఠశాలలో పరీక్ష రాసేందుకు వచ్చాడు. ఎగ్జామ్ రాసేందుకు వెళ్తున్న అతడని బీటెక్ రవి అనుచరులు చితకబాదారు. ఆయనను తమ అదుపులోకి తీసుకున్నారు.

ఈ నేపథ్యంలో ప్రకాశ్ ను వదిలిపెట్టాలని కోరుతూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి భార్య ఉమాదేవి ధర్నాకు దిగారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకోవడంతో ప్రకాశ్ ను బీటెక్ రవి అనుచరులు వదిలేశారు. మరోవైపు, ఇసుక టెండర్ల కోసం నిన్న సాయంత్రం బీటెక్ రవి అనుచరులు రచ్చ చేశారు. ఈ ఘటన జరగక ముందే ఆయన అనుచరులు ఈరోజు మరోసారి రెచ్చిపోయారు.

## నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.. వైద్య సేవలు పునః ప్రారంభం..

**అల్వాల్ ప్రథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ రఘునాథ్ స్వామి..**





రోగులను పరీక్షిస్తున్న మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ టి.రఘునాథ్ స్వామి

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 17:** జిల్లా అభివృద్ధి, సమన్వయం, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశంలో చర్చించిన పలు అంశాలపై.. తగు సూచనల మేరకు జిహెచ్ఎంసి హాల్, వెంకటాపూర్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించే పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుందని మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ టి.రఘునాథ్ స్వామి తెలిపారు.. అల్వాల్‌లో నూతనంగా నిర్మించిన భవనంలో వైద్య సేవలను పునఃప్రారంభించిన సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు, సామాన్య ప్రజలకు అవసరమైన వైద్య సేవలను సౌకర్య వంతమైన పద్దతిలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు.. మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నారని..! అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ డాక్టర్ టి. రఘునాథ్ స్వామి ప్రజలకు సూచించారు.

## తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది: రేవంత్‌పై కేటీఆర్ చురకలు

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల హామీలను సీఎం రేవంత్ ప్రకటించడంపై బీఆర్ఎస్ విమర్శలు**

**తెలంగాణలో 420 హామీలు ఇచ్చి గంగలో కలిపారంటూ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు**

**ఢిల్లీ పురవీధుల్లో కొత్త నాటకం మొదలు పెట్టారంటూ ఆరోపణలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న (గురువారం) హస్తం పార్టీ హామీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో భాగస్వామిగా ఒక పార్టీని తెలంగాణ ఎన్నికల్లో ఓడించామని, కీలకమైన భాగస్వామిని ఢిల్లీ ఎలక్షన్స్‌లో మట్టికరిపిస్తామని అన్నారు. ఈ వ్యాఖ్యలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.

తల్లికి బువ్వ పెట్టనోడు-చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుగా ఉందంటూ సీఎం రేవంత్‌పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో 420 హామీలు ఇచ్చి గంగలో కలిపి, ఢిల్లీ పురవీధుల్లో కొత్త నాటకం మొదలు పెట్టారంటూ మండిపడ్డారు. తెలంగాణలో సాగుతున్న నికృష్ట పాలన ఢిల్లీలో కూడా చేయిస్తానంటూ పులకేశి బయలుదేరాడని అన్నారు. పేరు గొప్ప ఊరుదిబ్బ అన్నట్టుగ ఇక్కడ హామీలకు దిక్కులేదు గానీ అక్కడ ఢిల్లీ ప్రజలకు గ్యారంటీలు ఇస్తున్నావా? అని ప్రశ్నించారు. " ఇక్కడ ఇచ్చిన హామీలకు దిక్కు లేదు. ఢిల్లీలో ఇస్తున్న హామీలకు గ్యారంటీ ఇస్తున్నావా?. ఢిల్లీ గల్లీల్లో కాదు, దమ్ముంటే మీ ఢిల్లీ గులాంతో అశోక్ నగర్ గల్లీల్లో చెప్పు ఉద్యోగాలు ఇచ్చామని. నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది రేవంత్ వ్యవహారం. జాగో ఢిల్లీ జాగో" అని ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు.

"ఉచిత కరెంటు ఇచ్చింది ఎవరికి?, గ్యాస్ సబ్సిడీ ఇచ్చింది ఎవరికి?, నెలకు రూ. 2,500 తీసుకుంటున్న మహిళలు ఎవరు?, తులం బంగారం పొందుతున్న ఆడబిడ్డలు ఎవరు?, రైతు భరోసా రూ. 7,500 ఇచ్చిందెక్కడ?, ఆసరా పింఛన్లు రూ. 4,000 చేసిందెక్కడ?, రూ. 5 లక్షల విద్యా భరోసా ఎక్కడ?, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఎక్కడ?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఆధ్యాత్మికం: అది చెట్టుకాదు.. ఆ ఊరును కాపాడే మహాతల్లి మైసమ్మ.. తెలంగాణలో ఎక్కడుందంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:**చెట్టు, పుట్ట, కొండలు, గుట్టలు.. ఇలా ప్రతి అణువులోనూదేవుడుంటాడని హిందువుల నమ్మకం. ఆ విశ్వాసంతోనే ఓ మర్రిచెట్టు ఆలయమై, భక్తుల కొంగు బంగారంగా మారింది. మర్రిచెట్టు కింద మైసమ్మ కొలువుదీరడం ఇక్కడి ప్రత్యేకత.కామారెడ్డి జిల్లా అటవీ ప్రాంతానికి సమీపాన ... చుట్టూ పచ్చని పొలాలు... మధ్యన 150 ఏళ్ల క్రితం నాటి మర్రి చెట్టు. ఇప్పుడది మహా వృక్షమైంది. ఊడలతో విస్తరించింది. మర్రి ఊడలు 50 వరకు ఉంటాయి. ఇవి సున్నాలకు మల్లే కనిపిస్తూ.. ఎంత దూరం చూసినా చాలా బాగా కనిపిస్తుంది. సరిగ్గా మర్రిచెట్టు కిందే మైసమ్మ తల్లి కొలువుదీరింది. ఈ మర్రిచెట్టు మైసమ్మే భక్తుల కొంగుబంగారంగా మారింది. కోరిన కోర్కెలు తీర్చే ఈ ఆలయం కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం మైలారంలో ఉంది. ఒక్కసారి అమ్మవారిని దర్శిస్తే... కోరికలు తీరుతాయని గ్రామస్తుల నమ్మకం.

**మర్రిచెట్టు కింద మైసమ్మ**

గ్రామ శివారులో.. ఓ లోతట్టు ప్రాంతంలోనీటి నిల్వ కోసం కట్టను ఏర్పాటు చేయాలనుకున్నారు గ్రామస్తులు. ఎన్నిసార్లు నిర్మించినా... ఆ కట్ట నిలవలేదు. దాంతో గ్రామస్తులంతా ఏకమై మైసమ్మ తల్లిని ప్రతిష్టించారు.అప్పటి నుంచి ప్రజలు సుఖసంతోషాలతో ఉంటున్నారు. ఆ ప్రాంతం సస్యశ్యామలంగా మారింది. పంటలు కూడా సమృద్ధిగా పండుతున్నాయి. అప్పటినుంచి భక్తుల కొంగుబంగారంగా మారింది .

ఇదే మర్రిచెట్టు కింద పుట్ట ఉంది. నాగుపాము ఒకటి రాత్రి సమయంలో బయటకు వచ్చి అమ్మవారిని పూజిస్తుందట. అర్ధరాత్రి మైసమ్మ చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంది. అందుకే రాత్రిళ్లు అక్కడికి వెళ్లడానికి ఎవరూ ధైర్యం చేయరు" అంటున్నారు ఇక్కడి గ్రామస్తులు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచే కాకుండా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. మంగళ, శుక్ర, ఆదివారాల్లో భక్తుల సందడి ఎక్కువగా కనిపిస్తుంది.కొంగుబంగారంగా పేరొందిన ఈ ఆలయానికి రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతోంది. గ్రామంలో ఏ మంచి జరిగినా మైసమ్మ తల్లి మహిమగా చెప్పుకుంటారు. అందుకే ఈ గ్రామంలో చాలామంది మైసమ్మ పేరే పెట్టుకుంటారు.ప్రతి కుటుంబంలో ఒకరిద్దరు మైసమ్మ పేరుతో ఉంటారు. గ్రామం చల్లగా ఉందంటే మైసమ్మదయే అని స్థానికులు అంటున్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు అరెస్ట్.. ఎందుకంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు అరెస్ట్ అయ్యారు. వెలిమల తండాలో ఎంపీ రఘునందన్‌రావును అదుపులోకి తీసుకున్న పోలీసులు పటాన్‌చెరు పీఎస్‌కు తరలించినట్లు సమాచారం. రఘునందన్ రావు అరెస్ట్ నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుంటున్నారు. కాగా, సంగారెడ్డి జిల్లా వెలిమల తండాలో గత 10 రోజులుగా గిరిజనులు ఆందోళన చేపడుతున్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవద్దంటూ గిరిజనులు నిరసన వ్యక్తం చేస్తున్నారుగిరిజనుల ఆందోళనకు మద్దతు తెలిపిన ఎంపీ రఘుందన్ రావు.. శుక్రవారం (జనవరి 17) స్వయంగా వెలిమల తండాకు వెళ్లి ఆందోళనలో పాల్గొన్నారు. ఉదయం నుండి గిరిజనులకు మద్దతుగా రోడ్డుపై బైఠాయించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వచ్చి గిరిజనులకు న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని ఎంపీ బీష్మించుకుర్చున్నారు. ఎంపీ రఘునందన్ రావు ఆందోళన నేపథ్యంలో పలిమెల తండాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు రఘునందన్ రావును అరెస్ట్ చేశారు. రఘునందన్ రావును అదుపులోకి తీసుకునే క్రమంలో బీజేపీ కార్యకర్తలు, గిరిజనులు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. ఉద్రిక్త పరిస్థితుల నడుమనే ఎంపీ రఘునందన్ రావును అదుపులోకి తీసుకుని పఠాన్ చెరు పీఎస్‌కు తరలించారు పోలీసులు.

# కళ్యాణ లక్ష్మి చెక్కు కోసం లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ... ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికాడు..




**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లాలో కళ్యాణ లక్ష్మి చెక్కు కోసం లంచం డిమాండ్ చేస్తూ ఓ ఆర్ఐ అడ్డంగా దొరికిపోయాడు. శుక్రవారం ( జనవరి 17, 2025 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. జిల్లాలోని హస్తినాపురం ఊర్మిళ నగర్ లో నివాసముంటున్న డిండి అర్ఐ శ్యామ్ నాయక్ ను తన ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు అతన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.దిండి మండలం పడమటి తండా కు చెందిన పాండు నాయక్ తన కూతురుకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కు విషయంలో లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు ఆశ్రయించారు.కల్యాణ లక్ష్మి చెక్కు విషయంలో ఆర్ఐ రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు బాధితుడు. మొదటి విడతగా రూ. 5వేలు తీసుకున్న ఆర్ఐ రెండోసారి రూ.5వేలు తీసుకుంటుండగా.. ఇంట్లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.

శ్యామ్ నాయక్ గతంలో కూడా పీఏపల్లి ఆర్ఐగా పని చేస్తున్న సమయంలో సస్పెండ్ అయినట్టు సమాచారం. శ్యామ్ నాయక్ ఫైల్ పై సంతకం పెట్టకుండా రెండు సంవత్సరాలుగా తనను వేధిస్తున్నాడని బాధితుడు ఆరోపిస్తున్నాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు శ్యామ్ నాయక్ ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

# వైట్ హౌస్ పై దాడి చేసిన హైదరాబాద్ యువకుడికి జైలు శిక్ష

- 2024 మేలో వైట్ హౌస్ పై దాడి చేసిన సాయి కందుల
- బ్యారికేడ్లను ట్రక్కుతో ఢీ కొట్టిన వైనం
- ఎనిమిదేళ్ల జైలు శిక్ష విధించిన అమెరికా కోర్టు




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు నివాసం వైట్ హౌస్ పై దాడి చేసిన హైదరాబాద్ యువకుడు సాయి కందులకు అక్కడి కోర్టు ఎనిమిదేళ్ల జైలు శిక్ష విధించింది. కోర్టులో సాయి కందుల నేరాన్ని ఒప్పుకున్నాడు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే నిందితుడి దాడి వెనుక కారణమని శిక్ష విధించే సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. సాయి కందుల వయసు 20 ఏళ్లు. హైదరాబాద్ లోని చందానగర్ లో జన్మించాడు. 2024 మే 13న వైట్ హౌస్ పై దాడి చేశాడు. రాత్రి 9.35 గంటలకు వైట్ హౌస్ వెలుపల ఉన్న బారికేడ్లను ట్రక్కుతో ఢీకొట్టాడు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. అక్కడ ఉన్న జనాలు భయంతో పరుగులు పెట్టారు. ఆ తర్వాత సాయి కందుల ట్రక్కు దిగి ట్రక్కు వెనక్కి వెళ్లాడు. ఆ తర్వాత నాజీ జెండా తీసి, ఎగురవేశాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతాదళాలు సాయిని అరెస్ట్ చేశాయి. తాజాగా కోర్టు అతనికి జైలు శిక్షను విధించారు.

# కల్వకుంట్ల కుటుంబంలో అందరిపై కేసులు ఉన్నాయి

**హైదరాబాద్ పెన్ పవర్:**కల్వకుంట్ల కుటుంబంలో అందరిపై కేసులు ఉన్నాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది మాత్రమే అయిందని, కానీ బీఆర్ఎస్ మాత్రం ఓర్వలేకపోతోందని మండిపడ్డారు.తమపై ఉన్న కేసుల గురించి కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు ఎందుకు భయపడుతుందో అర్థం కావడం లేదన్నారు. పార్ములా ఈ-రేసింగ్ కేసులో ఆర్బీఐ అనుమతులు లేకుండా డబ్బులు మళ్లించారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద పెట్టింది లొట్టపీసు కేసే అయితే ఏసీబీ, ఈడీ ఎందుకు వచ్చాయో చెప్పాలన్నారు.మద్యం పాలసీ, ఫార్ములా ఈ-రేసింగ్ వంటి కేసులతో ఢిల్లీలో తెలంగాణ పరువును తీశారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో కేసీఆర్ 'నీకది-నాకిది' అనే తీరులో వ్యవహరించారని ఆరోపించారు. కేటీఆర్‌కు బాండ్ల రూపంలో రూ.40 కోట్లు తిరిగి వచ్చాయన్నారు.

# బీఆర్ఎస్ కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసింది

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలవుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కూడా రైతు దీక్ష అంటూ బీఆర్ఎస్ డ్రామాలు చేస్తోందని చెప్పారు. తాము దీక్ష చేస్తేనే ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని చెప్పుకునే ప్రయత్నంలో ఉందని విమర్శించారు.
రైతులకు బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని... బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని చెప్పారు. వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. బీఆర్ఎస్ కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసిందని చెప్పారు. బీజేపీకి అసలు రుణాలు మాఫీ చేసే సంస్కృతే లేదని విమర్శించారు.

## సంక్రాంతి వేళ ఆర్టీసీకి కాసుల పంట..

## వారం రోజుల్లో 16 కోట్ల 47 లక్షలు

- మొదటి పేజి తరువాయి
మేర 26 లక్షల 42 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ సర్వీసులు వినియోగించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 డిపోల పరిధిలో 927 ప్రత్యేక బస్సులు నడిపింది ఆర్టీసీ. మొత్తం ప్రయాణికుల్లో 16 లక్షల 30 వేల మంది మహిళలు ఫ్రీ టికెట్ తో ప్రయాణించారు. ఈ స్కీంతో ఆర్టీసీకి 7 కోట్ల 60 లక్షల ఆదాయం వచ్చింది. టికెట్లతో 8 కోట్ల 86 లక్షల ఆదాయం సమకూరింది.

# ఏసీబీ వలలో డిండి ఆర్ఐ

**రంగా రెడ్డి పెన్ పవర్::** హస్తినాపురం ఊర్మిళ నగర్ లో నివాసముంటున్న డిండి అర్ఐ శ్యామ్ నాయక్ ఇంట్లో ఏసీబీ సోదాలు జరిపింది. దిండి మండలం పడమటి తండా కు చెందిన పాండు నాయక్ తన కూతురుకు సంబంధించిన కల్యాణం లక్ష్మి చెక్కు విషయంలో లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు ఆశ్రయించారు. కల్యాణ లక్ష్మి చెక్కు విషయంలో రూ 10000 శ్యామ్ నాయక్ డిమాండ్ చేసాడు. మొదటి విడతగా 5000 తీసుకొని రెండోసారి 5000 ఇస్తుండగా ఇంట్లో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో కూడా పీఏపల్లి ఆర్ఐగా పని చేస్తున్న సమయంలో సస్పెండ్ అయినట్టు సమాచారం. ఫైల్ పై సంతకం పెట్టకుండా రెండు సంవత్సరాలుగా శ్యాం నాయక్ వేధిస్తున్నాడని బాధితుడు ఆరోపించాడు.

# కరీంనగర్ జిల్లాలో 25 ఏళ్ల తర్వాత ట్రాఫిక్ విధుల్లోకి మహిళలు



కరీంనగర్ జిల్లా కేంద్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత ట్రాఫిక్ విధుల్లోకి మహిళా పోలీసులొచ్చారు. ఇటీవల కొత్తగా రిక్రూట్ అయిన వారిలో ఐదుగురిని ట్రాఫిక్ విధుల్లోకి తీసుకున్నారు. వీరిలో బీటెక్, ఎంఎస్సీ కోర్సులు పూర్తిచేసిన వారున్నారు. సర్కారీ కొలువు కోసం కష్టపడి ఉద్యోగాలు సాధించిన వారు ఇప్పుడు... ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహిస్తూ జనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.
కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సుమారు 2 వేల మంది పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా... అందులో కొత్తగా 27 మంది మహిళలు కానిస్టేబుల్స్ గా రిక్రూట్ అయ్యారు. వీరిలో ఐదుగురు ట్రాఫిక్ విధుల్లో చేరారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో దాదాపు 25 ఏళ్ల క్రితం మహిళలు ట్రాఫిక్ పోలీసులుగా విధులు నిర్వహించేవారు. తర్వాత... వారు ఇతర విభాగాల్లో చేరడంతో పురుషులే ఇంతకాలంగా ట్రాఫిక్ డ్యూటీలు చేస్తున్నారు. ఇప్పుడు కరీంనగర్ ట్రాఫిక్ లో మొత్తం 57మంది పురుషులు ఉంటే.. ఒక మహిళా హెడ్ కానిస్టేబుల్తో పాటు కొత్తగా వచ్చిన అయిదుగురితో కలిపి 66 మంది విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా విధుల్లో చేరిన మహిళా కానిస్టేబుళ్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ట్రాఫిక్ డ్యూటీలు కేటాయించారు. రద్దీగా ఉండే కరీంనగర్ లోని మెయిన్ జంక్షన్లలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు ఈ కానిస్టేబుల్స్. దాదాపు నెల రోజుల క్రితమే వారు విధుల్లో చేరగా.... కొత్త డ్యూటీ తమకు ఎంతో సంతృప్తిగా ఉందంటున్నారు... మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని నిరూపిస్తూ.. ట్రాఫిక్ విధులను వీరు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా పోలీసు ఉద్యోగం అంటే మహిళలకు కత్తి మీద సాములాంటిది. ముఖ్యంగా ట్రాఫిక్ డ్యూటీ అంటే గంటల కొద్ది నిల్చొని విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అందులోనూ సాదారణ పోలీసులతో పోలిస్తే ట్రాఫిక్ సిబ్బంది విధులు కొంచెం కఠినంగా ఉంటాయి. నెల రోజుల నుంచి కరీంనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నామని... 6 గంటల విధులతో మొదట్లో కొంత కష్టంగా అనిపించినా.. అలవాటైపోయిందని చెబుతున్నారు కానిస్టేబుల్స్. తల్లిదండ్రులు తమను ఎంతో కష్టపడి చదివించారని... వారి కష్టానికి ఫలితం వచ్చేలా ఉద్యోగాలు సాధించామన్నారు. వీరిలో వివాహమైన ఓ మహిళ... తన భర్త ప్రోత్సాహంతో ఈ జాబ్ లోకి వచ్చానని.. ఇంటి బాధ్యతలను భర్త పంచుకుంటుండటంతో తాను ఈ డ్యూటీని సమర్ధవంతంగా చేయగలుతు న్నానని చెప్పింది. నగరంలో చాలా కాలం పాటు సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ జంక్షన్లను ఏర్పాటు చేశారు. స్మితా సబర్వాల్ జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు కరీంనగర్ బస్టాండ్, తెలంగాణ చౌక్, కమాన్ చౌరస్తా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, నాకా చౌరస్తా ప్రాంతాల్లో వాహనాలన్నీ స్లోగా వెళ్లేలా భారీ జంక్షన్లు ఏర్పాటు చేశారు. దీంతో... ఎలాంటి ట్రాఫిక్ సిగ్నల్ లేకుండానే వాహనదారులు మెల్లిగా వెళ్లేవారు. అయితే గడిచిన పదేళ్లలో జిల్లా కేంద్రంలో వాహనాల సంఖ్య, కార్లు, బైకులు, ఇతర వ్యకిగత వాహనాలు, ఆటోలు విపరీతంగా పెరిగాయి. దీనివల్ల పాతకాలం నాటి సిగ్నల్ ఫ్రీ జంక్షన్ల వద్ద తరుచూ వాహనాలు జామ్ అవుతున్నాయి. దీంతో.. మళ్లీ కొన్ని చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ తీసుకొచ్చారు. రద్దీని కంట్రోలు చేయాలంటే సిగ్నల్స్ దగ్గర పోలీసుల కాపాల తప్పనిసరి అయింది. ఇప్పుడొచ్చిన ఐదుగురు మహిళా కానిస్టేబుల్స్ ప్రధాన జంక్షన్ల వద్ద విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఎక్కువగా బస్టాండ్, ప్రతిమ మల్టీప్లెక్స్, కోర్టు చౌరస్తా, తెలంగాణ చౌక్ ఏరియాల్లో వీరు విధులు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ ట్రాఫిక్ లో నారీశక్తి రంగ ప్రవేశంతో ఇంతకాలం గం టల కొద్దీ విధులు నిర్వహించిన పురుష పోలీసులకు కూడా కొద్దిగా రిలీఫ్ దొరికినట్లైంది. వాహనాలను కంట్రోలు చేస్తూ ఇటు డిపార్ట్ మెంట్ లో మంచి పేరు తెచ్చుకుంటామని చెబుతున్నారు న్యూలీ అపాయింటెడ్ ట్రాఫిక్ ఉమెన్ పోలీస్.

# కొత్త రేషన్ కార్డు దరఖాస్తు ఎలా అంటే

**నల్గొండ, జనవరి 17, పెన్ పవర్:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు జారీ కానున్నాయి. లక్షలాది కుటుంబాలు ఎంతో కాలంగా కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయి. దీంతో కొత్త కార్డుల జారీ దిశగా సర్కారు ముందడుగు వేసిందిమంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది.
దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత.. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు.మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు..ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు.ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి.



అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. ముందుగా దరఖాస్తు ఫారమ్ నింపాలని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. దరఖాస్తు ఫారం మీసేవా కేంద్రంలో లేదా మీసేవా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అంటున్నారు.మీసేవా సర్వీస్ ఫారమ్‌లపై క్లిక్ చేస్తే.. అక్కడ వివిధ విభాగాల ఫారంలు కనిపిస్తాయి. అప్పుడు పౌర సరఫరాల శాఖ ఎంపికపై క్లిక్ చేయాలి..ఆహార భద్రతా కార్డ్ కోసం దరఖాస్తు ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత.. ప్రింట్ అవుట్ తీసుకోవాలి.దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా.. మొబైల్ నంబర్, అవసరమైన అన్ని సమాచారాన్ని దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలి. అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆదాయం మొదలైన వివరాలు నమోదు చేయాలి..అన్ని పత్రాలను జతచేసి, దరఖాస్తు ఫారమ్‌ను నిర్ణీత రుసుముతో మీసేవా కేంద్రంలో సమర్పించాలి. అక్నాలిడ్జ్ స్లిప్ తీసుకోవడం మర్చిపోవద్దు. దరఖాస్తు చేయడానికి.. నివాస రుజువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమికంగా చెప్పారు. దీంట్లో ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేసే అవకాశం కూడా ఉంది.

# మణుగూరులో గంజాయి దందా...

- కొమ్ముగూడెం ,కొత్త కొండాపురంలో జోరుగా విక్రయాలు
- ప్రాణాలు కోల్పోతున్న యువత..
- భయోందాలను లో తల్లిదండ్రులు...



**భద్రాద్రి పెన్ పవర్:** మణుగూరు మున్సిపాలిటీ ,మండలంలో గంజాయి, డ్రగ్స్ దందా జోరుగా సాగుతున్నది మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మండలంలో మారుమూల పల్లెలో కూడా గంజాయి ,డ్రగ్స్ క్రయవిక్రయాలు జరుగుతున్నాయి మారుమూల పల్లెల్లో కూడా గంజాయి సరఫరా చేయబడుతుంది ప్రధానంగా గోదావరి పరిహార ప్రాంత గ్రామాలలో అమాయకులైన యువకులు బలవుతున్నారు రెండు రోజుల క్రితం కొమరం దిలీప్(18) అనారోగ్యంతో మరణించాడు మొదట డ్రగ్స్ తీసుకున్న కొంతకాలానికి మెదడులో నరాలు దెబ్బతిన్నాయని దాని కారణంగా పిట్స్ కూడా వచ్చాయని తల్లిదండ్రులు తెలిపారు అనంతరం సీరియస్ కావడంతో భద్రాచలం ప్రభుత్వ డాక్టర్ల సలహా మేరకు తరలించారు మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు వైద్యం పొందుతూ దిలీప్ కుమార్ మరణించాడు అతనికి ఊపిరితిత్తులు ఇతర అవయవాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని డాక్టర్లు తెలిపారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు గత కొంతకాలంగా తరచూ మత్తులో ఉండేవాడని ఇంట్లో ఎవరైనా మందలించిన విచిత్రంగా ప్రవర్తించేవాడని తండ్రి శ్రీను తెలిపాడు ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించగా కొమ్ముగూడెం ,కొత్త కొండాపురం గ్రామాలలో, మణుగూరు లోని ఇతర ప్రాంతాలలో బెల్ట్ షాపుల పేరుతో గంజాయి, ఇతర డ్రగ్స్ విపరీతంగా విక్రయం చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు పక్కనే ఉన్న శివాలయంలో రాత్రి బస చేసే కొందరు స్వాములు విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా గోదావరి ఆవలి వద్దున ఉన్న చతిస్గడ్ మరి ఇతర ప్రాంతాల నుంచి నిత్యం సరకు సరఫరా కొనసాగుతుందని కొందరు యువకులు పేర్కొన్నారు కొందరు వికలాంగులు ట్రై మోటార్స్ సైకిల్ వాహనాల ద్వారా బెల్ట్ షాపులకు కొన్ని షాపుల పేరుతో నడిపే వారికి చేరవేస్తున్నారని సమాచారం , డ్రగ్స్ , గంజాయి వ్యాపారంగా జోరుగా సాగుతుందని ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని , యువత యువకులు మత్తమందుకు అలవాటు పడుతున్నారని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు గత రెండు సంవత్సరాల క్రితం ఆనాటి పోలీసులు రెండు గ్రామాల యువకులను సమావేశపరిచి మత్తుమందుకు అలవాటు పడకూడదని చెడు అలవాట్లో దూరంగా ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ కొందరు కొంతకాలం తర్వాత గంజాయి డ్రగ్స్ దందా నిర్వహించేవారు యువతను ప్రోత్సహిస్తూ యువతను బలి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి గతంలో మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో మత్తుమందు కారణంగానే తీవ్ర ఘర్షణ జరిగి ఆస్తి నష్టం ప్రాణ నష్టాలు జరిగాయి శివలింగాపురం, పివి కాలనీ వరకు ఈ గంజాయి ఇక్కడ కొనసాగుతూనే ఉన్నాయని ఎప్పటినుండో ఆరోపణలు ఉన్నాయి పోలీసులు రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సరైన నిఘా లేకపోవడం కారణంగానే ఇలా జరుగుతుందని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

# పుప్పాలగూడ మర్డర్ కేసులో ట్విస్టులే..ట్విస్టులు

**హైదరాబాద్, జనవరి 17, పెన్ పవర్:** తెలంగాణలోని పుప్పాలగూడ గుట్టల వద్ద ఇటీవల జరిగిన జంట హత్యల కేసు విచారణలో భాగంగా నార్సింగి పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఏకాంతంగా ఉన్న సమయంలో వీడియో చిత్రీకరణకు అభ్యంతరం తెలిపినందుకు బిందు అనే మహిళను, ఇదే విషయంలో హెచ్చరించినందుకు ఆమె ప్రియుడు అంకిత్ సాకేత్ ను అతని స్నేహితులు పక్కా ప్లాన్ ప్రకారం చంపేసినట్టు పోలీసులు హత్యకు గల కారణాలను వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారుఛత్తీస్‌గఢ్‌కు చెందిన వనస్థలిపురం నివాసి దివ్య బిందు (30), మధ్యప్రదేశ్‌కు చెందిన నానక్‌రామ్‌గూడా నివాసి అంకిత్ పుప్పాలగూడ కొండలపై హత్యకు గురయ్యారు. వారిద్దరూ నానక్ రామ్ గూడలో పనిచేస్తున్నారు. దివ్యకు వివాహమై ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. అంకిత్ తో వివాహేతర సంబంధం గురించి తెలుసుకున్న బిందు భర్త... వనస్థలిపురం సమీపంలోని చింతల్ కుంటకు మకాం మార్చాడు. అయినప్పటికీ బిందు ప్రవర్తనలో మార్పు రాలేదు సరికదా.. అంకిత్ సాయంతో అక్కడే వ్యభిచారం మొదలుపెట్టడం మరిన్ని వివాదాలకు దారి తీసింది. ఇదే అదనుగా భావించిన అంకిత్ ఫ్రెండ్స్ రాహుల్ కుమార్, రాజ్ కుమార్, సుఖేంద్ర కుమార్ లు బిందును తమ వద్దకు తీసుకురావాలని కోరారు. దీంతో బిందు జనవరి 8న భర్తకు తెలియకుండా అంకిత్ తో కలిసి గచ్చిబౌలిలోని అతని రూమ్ లో గడిపింది. ఇక అలా రెండు సార్లు బిందుతో ఏకాంతంగా గడిపిన రాహుల్ కుమార్.. ఆమెతో కలిసి ఉన్న సన్నివేశాలను సెల్ ఫోన్ లో రికార్డ్ చేసేందుకు ప్రయత్నించాడు. అందుకు ఆమె అడ్డు చెప్పింది. వెంటనే విషయాన్ని అంకిత్ దృష్టికి తీసుకెళ్లగా.. తన ఫ్రెండ్ ను గట్టిగా మందలించాడు. దీంతో గొడవ మరింత పెద్దదైంది.తన స్నేహితుడు అలా బెదిరించడంతో కక్ష గట్టిన రాహుల్.. అంకిత్, బిందులపై కక్ష గట్టాడు. తన మరో ఫ్రెండ్స్ రాజ్, సుఖేంద్రల సాయంతో వారిని అంతమొందించాలని ప్లాన్ చేశాడు. అందులో భాగంగానే జనవరి 11న అంకిత్ ద్వారా బిందును పిలిపించి.. అదే రోజు బిందు, అంకిత్ తో పాటు రాజ్, సుఖేంద్రలను పుప్పాలగూడ అనంత పద్మస్వామి గుట్టల్లోని నిర్మానుష్య ప్రాంతానికి ఆటోలో తీసుకెళ్లాడు. అక్కడ కాసేపు అందరూ మద్యం తాగారు. ఈ సమయంలోనే సుఖేంద్ర, బిందును పక్కకు తీసుకెళ్లాడు. అప్పుడే ఒంటరిగా ఉన్న అంకిత్ ను రాహుల్, రాజ్ లు కత్తితో పొడిచి, బండరాయితో మోది దారుణంగా హతమార్చారు. ఆ తర్వాత పథకం ప్రకారం బిందును కూడా చంపేశారు. ఆ తర్వాత జనవరి 12న ఏమీ తెలియనట్టు నిందితులు తమ సొంత రాష్ట్రమైన మధ్యప్రదేశ్ కు పారిపోయారుపుప్పాలగూడలో బహిర్భూమికి, గాలిపటాలు ఎగురవేసేందుకు వెళ్లిన కొందరు యువకులు వెళ్లగా.. అక్కడ మృతదేహాలు కనిపించడంతో ఉలిక్కిపడ్డారు. వెంటనే పోలీసులకు సమాచారమందించగా.. వారు మృతదేహాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందుతుల కోసం గాలింపు చేపట్టారు. ఆ తర్వాత సెల్ ఫోన్ సిగ్నల్స్, ఇతర ఆధారాలతో వారి ఆచూకీ గుర్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన ప్రత్యేక బృందం వెంటనే మధ్యప్రదేశ్ కు చేరుకుని ముగ్గురినీ అరెస్ట్ చేశారు.

# రేషన్ కార్డుల పై క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్

- పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టీకరణ
- ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులున్నాయి
- కొత్తగా అర్హులైన వారందరికీ ఈనెల 26 నుంచి రేషన్ కార్డులు ఇస్తాం
- పాత కార్డులు తొలగిస్తారనే ప్రచారాన్ని నమ్మవద్దు
- ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి - మంత్రి పొన్నం ప్రభాకర్




రేషన్ కార్డుల పై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. పాత రేషన్ కార్డులను తొలగించడం లేదని స్పష్టం చేశారు. అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. కొత్త రేషన్ కార్డులను ఈనెల 26 నుంచి ఇస్తామని కరీంనగర్ జిల్లా పర్యటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఇందుర్తి గ్రామంలో మీడియాతో మాట్లాడారు. 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు గ్రామాల్లో సర్వే జరుగుతుందని, కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ ల సమాచారం ఆధారంగా కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 2 కోట్ల 81 లక్షల మందికి 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, అవి యధావిధిగా పనిచేస్తాయని చెప్పారు. గత 10 ఏళ్ళుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, అర్హత ఉండి రేషన్ కార్డులు రాని వారికి కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. రేషన్ కార్డుకు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చని తెలిపారు. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం...రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నామని చెప్పారు. ఇందుర్తి మండల ప్రతిపాదనలు పంపామని, రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం ఏర్పడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# సిలిండర్ల దొంగ దొరికాడు

**సూర్యాపేట పెన్ పవర్:** వంట గ్యాస్ సిలిండర్లు" దొంగతనం చేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. సూర్యాపేట జిల్లా, కోదాడ పట్టణంలో.. ఈ వెరైటీ దొంగతనం చోటుచేసుకుంది. ఇంట్లోకి చొరబడి నగదు, బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఘటన చూస్తుంటాం. కానీ వంట గదిలో గ్యాస్ సిలిండర్లను దొంగిలించడం వింతగా ఉంది.మామిడి శ్రీకాంత్ అనే దొంగ మఠంపల్లి లో మిషన్ ఆపరేట్ చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఈజీ మనీకి అలవాటు పడి కోదాడ పట్టణంతో పాటుగా మరికొన్ని ప్రధాన నగరాలలోని ఇండ్లలో ఉన్న గ్యాస్ సిలిండర్ ను దొంగతనం చేయడమే కాకుండా ఇళ్ళ ముందు ఉన్న ద్విచక్ర వాహనాలను సైతం దొంగిలించి, దొంగిలించిన ద్విచక్ర వాహనం పైనే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తుండగా కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు రోడ్లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి విచారించగా పలు ప్రాంతాలలోని ఇండ్లలో 39 గ్యాస్ సిలిండర్ లను దొంగిలించినట్లు పోలీసులకు తెలిపారు. సిలిండర్ దొంగతనానికి పోయిన దొంగ ఇంటి ఆవరణలో ఉన్న వాహనాల్లోనే పెట్రోల్ సైతం దొంగిలించినట్లుగా పోలీసులు తెలిపారు. దొంగిలించిన గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. నిందితుడుపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీ



**వనపర్తి పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు నిర్మించుకునేందుకు రూ 5.00 లక్షల ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ పథకంలో ఏ ఒక్క అర్హత లేని వారికి కాకుండా అర్హత ఉన్న లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేసేందుకు ఈ గ్రామ కమిటీలు, మున్సిపల్ వార్డు కమిటీకి కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి నేడోక ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీలో చైర్మన్ గా గ్రామ సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ వ్యవహరిస్తారని, ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు గ్రామ ప్రజలు అందులో ఒకరు బి.సి. మరో వ్యక్తి ఎస్సి లేదా ఎస్టి నుండి సభ్యులుగా ఉంటారు. పంచాయతీ సెక్రటరీ కన్వీనర్ గా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో అయితే కౌన్సిలర్ లేదా స్పెషల్ ఆడిసర్ చైర్మన్ గా ఉండి ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు వార్డు ప్రజలు అందులో ఒకరు బి.సి. ఇంకొకరు ఎస్సి లేదా ఎస్టి కేటగిరి నుండి సభ్యులు గా ఉంటారు. వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా ఉండే ఈ కమిటీలను అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల నుండి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల నుండి జాబితా తెప్పించుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామ కమిటీలు అర్హులైన లబ్ధిదారులతో జాబితాను తీర్మానం చేసి ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లకు పంపించాల్సి ఉంటుంది. ఈ కమిటీలు జనవరి 21 నుండి 24 వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల తుది జాబితా రూపొందిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సిద్దిపేట మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

**సిద్దిపేట పెన్ పవర్:** సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆర్డీవో సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటయ్య ఇతర అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిద్దిపేట మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభ చేసుకున్నాం. కందుల మద్దతు ధర 7550 రూపాయలతో ప్రభుత్వం కందుల కొనుగోలు చేస్తుంది. రైతులు కందులను మద్దతు ధరకు అమ్ముకోవాలి. గతంలో వడ్లు పత్తి సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా చేశాం. వడ్ల కొనుగోలు చేసిన 48 గంటలలో పేమెంట్ చేశాం. సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం. జనవరి 26 నుండి వ్యవసాయ యోగ్యమైన భూములు రైతు భరోసా ఇస్తున్నాం రైతు భరోసా 12 వేలకు పెంచాం. భూమిలేని ఉపాధి కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుంది. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తున్నాం. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవు, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. పేర్ల మార్పిడి చేసుకోవాలనుకునే వారు చేసుకోవచ్చు. రైతు భరోసా కింద గతంలో ఉన్న దానిని 12 వేలకు పెంచాం. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ పర్యటించి అయిల్ ఫాం సాగు పై రైతులకు అవగాహన కల్పిస్తారని అన్నారు

# జాగో ఢిల్లీ జాగో - సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను విడుదల చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తల్లికి బువ్వ పెట్టనోడు-చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రావడానికి తెలంగాణలో 420 హామీలు ఇచ్చి గంగలో కలిపిన రేవంత్ రెడ్డి- ఇప్పుడు ఢిల్లీ వీధుల్లో కొత్త నాటకం మొదలు పెట్టిండు అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.తెలంగాణలో నికృష్ట పాలన కొనసాగుతోందని, ఇప్పుడు ఢిల్లీలో కూడా అలాగే చేయిస్తానని పులకేశి బయలుదేరాడని సీఎం రేవంత్ ను ట్రోల్ చేశారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీలపై కేటీఆర్ ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉచిత కరెంటు ఎవరికి ఇచ్చారు ? -గ్యాస్ సబ్సిడీ ఇచ్చింది ఎవరికి ? అని ప్రశ్నించారు. హామీ ప్రకారం తెలంగాణలో రూ.2500 తీసుకుంటున్న మహిళలు ఎవరు ? పెళ్లిళ్ల సమయంలో తులం బంగారం అందుకున్న ఆడబిడ్డలు ఎవరు ? రైతు భరోసా రూ.7500 ఎక్కడ ఇచ్చారు ? వృద్ధులను మోసం చేసిన ఆసరా ఫించన్లు రూ.4000 చేసిందెక్కడ. రూ.5 లక్షల విద్యాభరోసా ఇచ్చారా, పోనీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు అన్న హామీ ఏమైంది ? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ ప్రశ్నించారు.పేరు గొప్ప ఊరుదిబ్బ అన్నట్టు ఎన్నికల సమయంలో తెలంగాణలో ఇచ్చిన హామీలకు దిక్కులేదు గాని పోయి ఢిల్లీ ప్రజలకు గ్యారంటీలు ఇస్తున్నావా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలకు దిక్కు లేదు, ఏదో చేస్తాం అన్నట్లుగా ఢిల్లీలో హస్తం పార్టీ ఇస్తున్న హామీలకు గ్యారంటీ ఇస్తున్నావా ? అని మండిపడ్డారు. ఢిల్లీ గల్లీల్లో కాదు రేవంత్ రెడ్డి.. మీకు దమ్ముంటే ఉద్యోగాలు ఇచ్చామని మీ ఢిల్లీ గులాంతో అశోక్ నగర్ గల్లీల్లో చెప్పు చూద్దాం. నవ్విపోదురు గాక, నాకేంటి సిగ్గు అన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని.. జాగో ఢిల్లీ జాగో అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.తల్లికి బువ్వ పెట్టనోడు-చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లు.. తెలంగాణలో 420 హామీలు ఇచ్చి గంగలో కలిపి ఇప్పుడు ఢిల్లీ పురవీధుల్లో కొత్త నాటకం మొదలు పెట్టిండు. తెలంగాణలో సాగుతున్న నికృష్ట పాలన - ఢిల్లీలో కూడా చేయిస్తానని బయలుదేరిన పులకేశి ఉచిత కరెంటు ఇచ్చింది ఎవరికి? గ్యాస్ సబ్సిడీ ఇచ్చింది ఎవరికి ? నెలకు రూ.2500 ఇస్తున్న మహిళలు ఎవరు? తులం బంగారం ఇచ్చిన ఆడబిడ్డలు ఎవరు? రైతుభరోసా రూ.7500 ఇచ్చిందెక్కడ? ఆసరా పింఛన్లు రూ.4000 చేసిందెక్కడ? రూ.5 లక్షల విద్యా భరోసా ఎక్కడ? విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఎక్కడ? పేరు గొప్ప ఊరుదిబ్బ అన్నట్టు ఇక్కడ హామీలకు దిక్కులేదు గాని అక్కడ ఢిల్లీ ప్రజలకు గ్యారంటీలు ఇస్తున్నావా. ఢిల్లీ గల్లీల్లో కాదు దమ్ముంటే మీ ఢిల్లీ గులాంతో అశోక్ నగర్ గల్లీల్లో చెప్పు ఉద్యోగాలు ఇచ్చామని. నవ్విపోదురు గాక.. నాకేంటి సిగ్గు అన్నట్లుంది రేవంత్ వ్యవహారం. జాగో.. ఢిల్లీ జాగో" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు తాము ప్రయత్నిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని.. 50 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్.. నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలిచ్చి తెలంగాణ సర్కార్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చిందని రేవంత్ రెడ్డి ఢిల్లీలో వెల్లడించారు.





# 100 మంది పంచాయితీ కార్యదర్శులకు సర్వీస్ బ్రేక్

**నల్గోండ, జనవరి 17, పెన్ పవర్:**నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ ను బ్రేక్ చేశారు. నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.నల్గొండ జిల్లా పరిధిలో పని చేస్తున్న పలువురు పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరుకావటం లేదు. ఇదే విషయం కలెక్టర్ దృష్టికి చేరింది. రంగంలోకి దిగిన కలెక్టర్ విచారణ చేపట్టారు. అయితే 100 మంది పంచాతీయ కార్యదర్శులు? విధులకు హాజరుకావటం లేదని గుర్తించారు. వీరంతా కూడా గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మాసం వరకు కూడా ఆఫీసులకు రానట్లుగా తేలింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే వీరంతా కూడా దుమ్మా కొట్టనట్లు విచారణలో గుర్తించారు. దీంతో కఠిన చర్యలకు సిద్ధమైన జిల్లా కలెక్టర్? సంబంధిత కలెక్టర్లపై చర్యలు తీసుకున్నారు. సర్వీస్ బ్రేక్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పని చేస్తున్న చోటు కాకుండా మరో చోటకు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.నిజానికి ఇన్ని రోజులపాటు సమాచారం లేకుండా విధులకు డుమ్మా కొట్టే సిబ్బందిని సస్పెండ్ చేయాల్సి ఉంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. కేవలం సర్వీస్ బ్రేక్ వరకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారని? అంతేకాకుండా వారందర్నీ తిరిగి విధుల్లోకి తీసుకున్నారని వెల్లడించాయి.మరోవైపు కలెక్టర్ ఉత్తర్వులతో ఆయా పంచాయతీ కార్యదర్శులు కంగు తిన్నారు. సర్వీస్ బ్రేక్ ఆదేశాలతో భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అనే ఆందోళన చెందుతున్నారు.

ఇటీవలే ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ:
ఇక ఇటీవల జిల్లాలోని గుర్రంపోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా కలెక్టర్ త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరిలాల్‌తో పాటు విధుల్లో ఉండాల్సిన ఎనిమిది మంది ఉద్యోగులు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు.

ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.ఒప్పంద ఉద్యోగులైన ఫార్మాసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్లు శ్రీనివాస్, అరుణ జ్యోతి, ఎల్లమ్మలను విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరు ప్రభుత్వ సిబ్బంది అయిన ఫార్మాసిస్టు భాగ్యమ్మ, అటెండర్ లక్ష్మీనారాయణలను సస్పెండ్ చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.